


## అంతర్రాష్ట్ర ఫూట్ బాల్ పోటీలకు టెక్కలి డిగ్రీ విద్యార్థి ఎంపిక

టెక్కలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గురుబెల్లి తిరుమల్ రావు ఈనెల 23 నుండి జనవరి 02వ తేదీ వరకు కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో జరగబోతున్న ఇంటర్ యూనివర్సిటీ ఫుట్బాల్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.గోవిందమ్మ మంగళవారం తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థిని పీడీ సత్యనారాయణతో పాటు పలువురు సిబ్బంది అభినందించారు.



శ్రీకాకుళం జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్
way2news
way2.co/4m34ak

## అంతర్రాష్ట్ర పోటీలకు టెక్కలి విద్యార్థినిలు

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బీఎస్సీ రెండో ఏడాది విద్యార్థిని (సీబీజెడ్) బొడ్డన సంధ్యారాణి, దువ్వారపు జ్యోతిక, సిగినపల్లి మౌనిక, విద్యార్థులు ఈనెల 27 నుండి 31వ తేదీ వరకు కేరళలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్షిప్  పోటీలకు ఎంపిక అవ్వడం  జరిగిందని కళాశాల పిడి బి.సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.టీ.గోవిందమ్మ అభినందించారు.

03:58 PM,26th Dec 2022


SLUM SOCCER
National Inclus
:: Organized by ::
Krida Vikas Sanstha, N
:: Date :

ప్రజాశక్తి

ఆదివారం

12 ఫిబ్రవరి, 2023

7



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ

# విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చిలుకు హరిక ఇటీవల నాగపూర్‌లో నిర్వహించిన జాతీయ ఫుట్‌బాల్ కప్-2023 పోటీల్లో పాల్గొని ఉమెన్ బెస్ట్ గోల్‌కీపర్ అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో కళాశాల్లో విద్యార్థిని హరికను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు బేపల సతీష్‌కుమార్, లూక్‌పాల్, బాలకృష్ణ, పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థికి అభినందనలు

**టెక్కలి :** టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గురుబెల్లి తిరుమలరావు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థికి మంగళవారం అభినందించారు. ఈ నెల 23 నుంచి జనవరి 2 వరకు కేరళ రాష్ట్రం క్యాలికేట్ యూనివర్సిటీలో నిర్వహించుకున్న ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థి తిరుమలరావు ఎంపికకు కృషి చేసిన కళాశాల పీడీ పి.సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ లోక్పాల్, బాలకృష్ణ పాల్గొన్నారు.


nclusion Cup 2023
ed by ::
stha, Nagpur.
:: Date ::
6th February 202
:: Venue ::
h, Slum Soccer A
okhara Nagpur.

# జాతీయస్థాయి పోటీల్లో విజేతకు అభినందన

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం పూరిలో జరిగిన 44వ సీనియర్ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎండ మల్లేశ్‌ను కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ, ఇతర అధ్యాపక బృందం శనివారం అభినందించింది. రాష్ట్ర జట్టు తరఫున తమ కళాశాల క్రీడాకారుడు పాల్గొనడం అభినందనీయమన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి.సతీష్‌కుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ల్యూక్‌పాల్, పీడీ ఎం.బాలకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



క్రీడాకారుడు మల్లేశ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు


SOFTBALL ASSOCIATION OF INDIA
FIRST PRIZE
44TH SENIOR NATIONAL
SOFTBALL CHAMPIONSHIP
5TH FEBRUARY TO 9TH FEBRUARY 2023
ORGANISE BY:- ODISHA SOFTBALL ASSOCIATION


SOFTBALL ASSOCIATION OF INDIA
FIRST PRIZE
44TH SENIOR NATIONAL
SOFTBALL CHAMPIONSHIP
ANDHRA PRADESH
ODISHA
PURI DISTRICT ADMINISTRATION
HOLIDAY RES
n SENIOR NATIONAL
OFTBALL CHAMPIONSHIP
MEN & WOMEN : - 2022-2023
PORTS COMPLEX, PURI. 05th - 09th FEBRUARY
Organised by : ORISSA SOFTBALL ASSOCIATION
Collaboration with : PURI DISTRICT ADMINISTRATION
CHAMPIONS




## టెక్కలి: జాతీయ నెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26, 27ల్లో విజయవాడలో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.టి. గోవిందమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

Posted 40m ago / 6 of 158 Top Stories today

## క్లుప్తంగా

# అంతర్ వర్సిటీ క్రీడా పోటీలకు టెక్కలి విద్యార్థి



తేజారావును అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

టెక్కలి: వరంగల్‌లో ఈ నెల నాలుగు నుంచి ఏడో తేదీ వరకు జరగనున్న అంతర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మలియా తేజారావు (జావెలిన్ త్రో) ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ శుక్రవారం తెలిపారు. తేజారావును ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మెరిసిన బాలికల జట్టు

**● నెట్‌బాల్‌లో సిక్కోలుకు తృతీయ స్థానం**

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి జూనియర్స్ నెట్ బాల్ పోటీల్లో శ్రీకాకుళం బాలికల జట్టు మెరిసింది. కర్నూలు జిల్లా డీఎస్‌ఏ స్టేడియం వేదికగా ఈనెల ఎనిమిది నుంచి పదో తేదీ వరకు జరిగిన ఏపీ రాష్ట్ర జూనియర్స్ (అండర్–19) బాలబాలికల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోరులో మూడో స్థానంలో నిలిచింది. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేతుల మీదుగా ట్రోఫీతోపాటు పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లా జట్టుకు కోచ్, మేనేజర్లగా బి.సత్యనారాయణ, రమణ, అజయ్, సీతయ్య వ్యవహరించారు. కాగా జిల్లా క్రీడాకారుల రాణింపుపై జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వైకుంఠ



శాప్ చైర్మన్ నుంచి ట్రోఫీ అందుకుంటున్న బాలికల జట్టు

రావు, ప్రధాన కార్యదర్శి బాడాన నారాయణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కె.రఘునాథరావు, ఒలింపిక్ సంఘ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు, పీఈటీ సంఘ జిల్లా నాయకులు ఎంవీ రమణ, ఎం.సాంబమూర్తి, వై.పోలినాయుడు, బీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు.

Sl.No. BAD|03|2021-22

# DR.B.R.AMBEDKAR UNIVERSITY, SRIKAKULAM

ETCHERLA, SRIKAKULAM -532 410, A.P.

## INTER UNIVERSITY SPORTS & GAMES

## CERTIFICATE OF PARTICIPATION



This is to certify that Ms. / Mr. BHINNALA KAVYA

S/o, D/o, Smt. / Sri. B. LAKSHMANA RAO

Studying B.Sc in Govt. Degree College College, Tekkali, Srikakulam

represented BADMINTON (WOMEN) team in the Dr.B.R.Ambedkar University, Srikakulam, South Zone Inter-University/All India Inter-University Tournament / Competitions held at Rayalaseema University, Kurnool, A.P. in the Year 2021-22 from 14/012/21 to 17/12/2021

Sujatha

DIRECTOR OF PHYSICAL EDUCATION & SECRETARY, SPORTS BOARD

VICE-CHANCELLOR & CHAIRMAN, SPORTS BOARD

Sl.No. 02

# Dr.B.R.AMBEDKAR UNIVERSITY, SRIKAKULAM

ETCHERLA,
SRIKAKULAM -532 410, A.P.

## INTER-COLLEGIATE TOURNAMENT - 2021 - 2022

### Certificate of Merit

This is to certify that Ms. / Mr. BHINNALA KAVYA

S/o, D/o, BHINNALA LAKSHMANA RAO

student of Government Degree College, Tekkali College,

studying in B.Sc has represented the college BADMINTION (W)

team in the Dr.B.R.Ambedkar University, Srikakulam, Inter-Collegiate Tournament

of zone A / B / C / Central zone held at DSA, Ranasthalam

from 29/11/21 to 30/11/2021, with performance

The teams / player secured SECOND PLACE position.

Physical Director    Secretary Sports Council    Principal